
andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 37.5, కనిష్ఠం 23.8
కామారెడ్డి
జిల్లా వార్తలు
3
గురువారం 14 మార్చి 2024



ఆరేపల్లి తండా ప్రభుత్వ ఉపాధ్యాయుడి సస్పెన్షన్

కామారెడ్డి టౌన్, మార్చి 13: రాజంపేట మండలంలోని ఆరేపల్లి తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఐత బాలాజీపై జిల్లా విద్యాధికారి రాజు బుధవారం సస్పెన్షన్ వేటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీ నుంచి ఎలాంటి అనుమతి, సమాచారం లేకుండా విధులకు హాజరు కావడం లేదని ఈ విషయమై కాంప్లెక్స్ హెచ్ఎం పలుమార్లు నోటీసులు జారీ చేసినా.. హెచ్చరించినా తీరుమార్చు కోకపోవడంతో సస్పెన్షన్ చేశామన్నారు.

30న మున్సిపల్‌లో.. బల పరీక్ష!



కామారెడ్డి, (ఆంధ్రజ్యోతి), కామారెడ్డి టౌన్, మార్చి 13: కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవిపై ఇటీవల కాంగ్రెస్ కౌన్సిలర్లు అవిశ్వాసానికి కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌కు వినతి పత్రం అందజేసిన విషయం తెలిసిందే. దీంతో అవిశ్వాసానికి సిద్ధం కావాలని అధికారులు నోటీసులు సిద్ధం చేశారు. ఈ నెల 30న మున్సిపల్ చైర్‌పర్సన్‌పై బలపరీక్ష నిర్వహించేందుకు అధికారులు నోటీసులను చైర్‌పర్సన్‌తో పాటు కౌన్సిలర్‌లకు అందజేశారు. ప్రస్తుతం కామారెడ్డి బీఆర్ఎస్‌లో వర్గపోరు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఓ వర్గానికి చెందిన కౌన్సిలర్‌లు కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతారంటూ జోరుగా ప్రచారం సాగుతోంది. మరో 15 రోజుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి బలపరీక్షను నెగ్గుతారా లేక కొత్త చైర్‌పర్సన్‌ను ఎన్నుకుంటారా అనే దానిపై స్పష్టత రానుంది. ఇదిలా ఉండగా ప్రస్తుత చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి అవిశ్వాసంపై కోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఉన్న నిబంధనలు, మున్సిపల్ చట్టం ప్రకారం అవిశ్వాసం చెల్లుబాటు కాదని చైర్‌పర్సన్ కోర్టులో కేసు వేయనున్నట్లు సమాచారం.



క్యాంపులోనే కాంగ్రెస్ కౌన్సిలర్లు

అధికార పార్టీ కాంగ్రెస్ కామారెడ్డి మున్సిపాలిటీపై దృష్టి సారించింది. కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ పదవిని దక్కించుకునేందుకు పావులు కదుపుతోంది. గత రెండు నెలల నుంచి మున్సి పాలిటీలోని ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌కు చెందిన 23 మంది కౌన్సిలర్‌లను కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. దీంతో కాంగ్రెస్ బలం 27కు చేరింది. మున్సిపల్ ఎన్నికలకు మరో 9 నెలలు సమయం ఉన్నప్పటికీ కాంగ్రెస్ చైర్‌పర్సన్ పదవిపై కన్నేసింది. ప్రస్తుతం బీఆర్ఎస్‌కు చెందిన నిట్టు జాహ్నవి చైర్‌పర్సన్‌గా కొనసాగుతున్నారు. అయితే చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెట్టేందుకు కాంగ్రెస్ వద్ద బలం ఉండడంతో రెండు రోజుల కిందట జిల్లా కలెక్టర్‌కు అవిశ్వా సంపై వినతిపత్రం అందించారు. ప్రస్తుతం కాంగ్రెస్ వద్ద ఉన్న కౌన్సిలర్లు చేజారకుండా ఉండేం దుకు ముందస్తుగానే ఆ పార్టీ నేతలు క్యాంపునకు తరలించారు. కాంగ్రెస్‌కు చెందిన 27 మంది కౌన్సిలర్‌లు హైదరాబాద్ శివారులోని ఓ రిసార్ట్‌లో క్యాంపులో ఉన్నట్లు తెలిసింది.

- కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్‌తో పాటు కౌన్సిలర్లకు నోటీసులు జారీ చేసిన అధికారులు
- సమావేశానికి హాజరు కావాలని ఆదేశాలు
- అవిశ్వాసానికి కొందరు బీఆర్ఎస్ కౌన్సిలర్ల మద్దతు అంటూ ప్రచారం
- కోర్టును ఆశ్రయించనున్న ప్రస్తుత చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి?

బలపరీక్ష రోజు పలువురు బీఆర్ఎస్ కౌన్సిలర్‌ల మద్దతు?

కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్‌పై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం పెట్టిన విషయం తెలిసిందే. అవిశ్వాసానికి బల పరీక్షకు అధికారులు సైతం ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం అధికారులు అవిశ్వాసానికి ప్రస్తుత చైర్‌పర్సన్‌తో పాటు కౌన్సిలర్‌లకు నోటీసులు జారీ చేశారు. 30న బల పరీక్షకు సిద్ధంగా ఉండాలని నోటీసులు ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం కాంగ్రెస్ నెగ్గాలంటే ఆ పార్టీకి 34 మంది కౌన్సిలర్‌ల మద్దతు ఉండాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ వద్ద 27 మంది కౌన్సిలర్‌లు మాత్రమే ఉన్నారు. ఈ లెక్కన మరో 7 గురు కౌన్సిలర్‌లు కావాల్సి ఉంటుంది. బీఆర్ఎస్‌కు చెందిన 16 మంది కౌన్సిలర్‌లు ప్రస్తుతం ఉన్నారు. అయితే ఈ కౌన్సిలర్‌లు సైతం రెండు వర్గాలుగా చీలిపోయినట్లు తెలిసింది. మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, ప్రస్తుతం ఉన్న చైర్‌పర్సన్‌కు సంబంధించిన కౌన్సిలర్‌లు రెండు వర్గాలుగా విడిపోయినట్లు ఆ పార్టీలో చర్చసాగుతోంది. అయితే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే వర్గానికి చెందిన కౌన్సిలర్‌లు కాంగ్రెస్‌కు సపోర్టు చేస్తే పార్టీ పరంగా వ్యతిరేకత ఏర్పడే అవకాశం ఉంది. ఇక ప్రస్తుతం చైర్‌పర్సన్‌గా ఉన్న నిట్టు జాహ్నవి వర్గానికి చెందిన కౌన్సిలర్‌లు మద్దతు తెలుపకపోవచ్చని సమాచారం. మరో వర్గానికి చెందిన వారే బల పరీక్ష రోజు కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతారా లేదా చూడాలి. అయితే బీఆర్ఎస్ కు చెందిన కొందరు కౌన్సిలర్‌లు కాంగ్రెస్‌కు టచ్‌లో ఉన్నారనే ప్రచారం సాగు తోంది.

కోర్టు మెట్లెక్కనున్న చైర్‌పర్సన్?

అధికార పార్టీ కాంగ్రెస్ మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవి శ్వాస నోటీసులను ఇచ్చింది. ఈ అవిశ్వాసానికి అధికారులు సైతం నోటీసులు సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి కోర్టు మెట్లు ఎక్కనున్నట్లు సమాచారం. ప్రస్తుత చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి పదవీకాలం వచ్చే ఏడాది జనవరి వరకు ఉంది. అప్పటి వరకు అవిశ్వాసం పెట్టేందుకు ఎవరికి అవకాశం లేదని చైర్‌పర్సన్ అనుచరులు చెబుతున్నారు. కొత్తగా రూపొందించిన మున్సిపల్ చట్టం, నిబంధనల ప్రకారం నాలుగేళ్లు పూర్తి చేసుకున్న చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెట్టడం కుదరదని చైర్‌పర్సన్ వర్గీయులు చెబుతున్నారు. మున్సిపల్ చట్టం ప్రకారం చైర్‌పర్సన్ కోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ఇచ్చిన అవిశ్వాసంపై చైర్‌పర్సన్ కోర్టులో కేసు వేయనున్నట్లు సమాచారం. అయితే తన చైర్‌పర్సన్ పదవిపై కోర్టు స్టే విధిస్తుందా లేదా చూడాలి.





మద్నూర్‌లో పురాతన బురుజులను పరిశీలిస్తున్న కలెక్టర్

పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగడానికి సహకరించాలి

● కలెక్టర్ జితేష్ వి పాటిల్

మద్నూర్, మార్చి 13: జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్ తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి అధికారులు, నాయకుల సమావేశంలో కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడారు. రాజకీయ పార్టీలన్నీ సహకరించి, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. పలువురు ఎన్నికల్లో వస్తున్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, వాటిని పరిష్కరిస్తానని కోరారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరు గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 8 మండలాల తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. కావాల్సిన ఏర్పాట్లు, ఓటర్ల జాబితా తీసుకుని సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో 8 మండలాల తహసీల్దార్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు, అసిస్టెంట్ అధికారి ముజీబ్, నాయబ్ తహసీల్దార్ భరత్, విజయ్, గిర్దావర్ శంకర్ పాల్గొన్నారు.

బురుజులను పరిశీలించిన కలెక్టర్

మండల కేంద్రంలో పురాతన కాలం నాటి బురుజులను కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. చుట్టు పక్కల వారు వర్షాకాలంలో బురుజులు పడిపోతుండటంతో గాయపడుతున్నారని, వాటిని తొలగించాలని, ప్రత్యేకాధికారి విజయ్ వినతిపత్రం ఇవ్వగా, మద్నూర్‌కు కలెక్టర్ వచ్చిన సందర్భంగా పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ నేషనల్ హైవే వారికి ఫోన్ ద్వారా మాట్లాడారు. బురుజులు కూల్చే సమయంలో ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయనతో పాటు మద్నూర్ ప్రత్యేకాధికారి విజయ్, కార్యదర్శి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రం పరిశీలన

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలను కలెక్టర్ పరిశీలించారు. మద్నూర్‌కు వచ్చిన సందర్భంగా ఆయన పరీక్షా కేంద్రాలను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. ఏర్పాట్లపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని సూచించారు.

భవిత పాఠశాలలో బెస్ట్ ఫ్రం వేస్ట్‌పై రాష్ట్రస్థాయి పోటీలు

కామారెడ్డి టౌన్, మార్చి 13: కామారెడ్డి పట్టణంలోని భవిత పాఠశాలలో బెస్ట్ ఫ్రం వేస్ట్‌పై రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించినట్లు డీఈవో రాజు తెలిపారు. వివిధ రకాల ప్లాస్టిక్ వస్తువులు, ఉపయోగించిన పేపర్ ఆధారంగా సృజనతో ఆలోచనలకు పదునుపెడుతూ, వివిధ రకాల విభిన్న కళా ఖండాలను నిజ జీవితంలో ఉపయోగపడే వస్తువులను ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థుల్లో పల్వంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ.3వేలు, తాడ్వాయి కేజీబీవీ విద్యార్థులు ద్వితీయ బహుమతి రూ.2వేలు, వాణి విద్యాలయం హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు రూ.1000 బహుమతి పొందినట్లు తెలిపారు. ఆరు పాఠశాలలకు ప్రోత్సాహక బహుమతులు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డి, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈవో రాజు

దోమకొండలో పాఠశాలల తనిఖీ

దోమకొండ: మండలంలోని లింగుపల్లి, ముత్యంపేట గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను బుధవారం డీఈవో రాజు పరిశీలించారు. విద్యార్థులతో కలసి ప్రేయర్‌లో పాల్గొని అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. నోట్స్‌ను పరిశీలించి ఎప్పటికప్పుడు కరెక్షన్ చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి వేణు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదల ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి

● అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్

భిక్కనూరు, మార్చి 13: మండలంలోని జంగంపల్లిలో మల్లు స్వరాజ్యం కాలనీలోని పేదలకు ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రూ.5లక్షలు మంజూరు చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్ కోరారు. బుధవారం మల్లుస్వరాజ్యం కాలనీని సందర్శించిన వెంకట్‌కు కాలనీ ప్రజలు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాలనీలో ఇంటి ప్రవేశాలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం హయాంలో కొనుగోలు చేసిన భూమిని 2008లో ఎర్రజెండా పోరాటాల ఫలితంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల పట్టాలను ఇచ్చిందన్నారు. ఈ స్థలంలో రెండు సంవత్సరాలుగా ఎర్రజెండా ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న ప్రజలను కొందరు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మల్లు స్వరాజ్యం కాలనీ ప్రజలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహకు ఫోన్‌చేసి కాలనీ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న రూ.5లక్షలను వెంటనే మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి వెంకట రాములు మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం కాలనీవాసులకు ఎర్రజెండా అండగా ఉంటుందని, వారి జోలికి ఎవరు వచ్చినా ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి పద్మ, సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్, జీఐటీయూ జిల్లా నాయకులు సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ వేళలు

గురువారం	శుక్రవారం
ఇఫ్తార్	సహర్
సా.6.31	ఉ.5.02



తప్పులు చేయడం సహజం. చేసిన తప్పులకు పశ్చాతాపం చెందివాడే శ్రేష్ఠుడు.

వేతనాల కోసం కార్మికుల వెతలు

- మూడు నెలలుగా అందని వేతనాలు
- పని చేసినా దక్కని ఫలితం

బాన్సువాడ టౌన్, మార్చి 13: శ్రమజీవులు పడుతున్న కష్టాలు అంతా ఇంతా కావు. కష్టాన్నే నమ్ముకుని ఎలాంటి పనినైనా వెనుకాడకుండా చేసేవారు కార్మికులు. ప్రభుత్వాలు మారుతున్నా వారి నుదుటి రాతలు మాత్రం మారడం లేదు. కార్మికులపై ప్రభుత్వం చిన్నచూపు చూడడంతో వేతనాలు సకాలంలో అందక వారు అత్యంత భారంగా బతుకు బండిని లాగుతున్నారు. చేసిన కష్టానికి ఫలితం దక్కడం లేదని ఆవేదన చెందుతున్నారు. బాన్సువాడ ఏరియాస్పత్రి, ఎంసీహెచ్ ఆస్పత్రులలో కార్మికులకు వేతనాలు సకాలంలో అందకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి.

వేతనాలు సక్రమంగా అందక ఇబ్బందులు పడుతున్నాం

● రేణుక, శానిటేషన్ కార్మికురాలు



వేతనాలు సక్రమంగా అందక ఇబ్బందులు పడుతున్నాం. ఏది కొనాలన్నా వెనకడుగు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. అప్పు చేద్దామనుకున్నా వేతనాలు ఎపుడు వస్తాయో, ఎపుడు తీరుస్తామో చెప్పలేకుండా ఉన్నాం. కుటుంబ పోషణ భారంగా మారుతోంది. అధికారులు స్పందించి ప్రతీ నెల వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నా.

ఆస్పత్రులలో పని చేసే కార్మికులు

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని ఎంసీహెచ్, ఏరియాస్పత్రుల్లో మొత్తం 90 మంది కార్మికులు పని చేస్తున్నారు. అందులో శానిటేషన్, సెక్యూరిటీ గార్డులు, పేషెంట్‌కేర్‌లుగా ఉన్నారు. ప్రతీ రోజు ఆస్పత్రిలో గేటు నుంచి మొదలుకొని పేషెంట్‌లను చూసుకునే వరకు ఈ కార్మికులు తమవంతుగా బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ముఖ్యంగా ఆస్పత్రిలో ఇన్‌ఫెక్షన్స్ సోకకుండా శానిటేషన్ కార్మికులు ఎప్పటికపుడు ఆస్పత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచుతున్నారు.

మూడు నెలలుగా అందని వేతనాలు

బాన్సువాడ ఏరియాస్పత్రి, ఎంసీహెచ్‌లలో పని చేస్తున్న కార్మికులకు ఏజెన్సీ నిర్వాహకులు సకాలంలో వేతనాలు చెల్లించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కార్మికులకు డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి వరకు మూడు నెలలకు సంబంధించిన వేతనాలు అందక కార్మికులు అవస్థలు పడుతున్నారు. ఏజెన్సీ నిర్వాహకులు ఒక్కో కార్మికుడికి ప్రతీ నెల 11వేల రూపాయల చొప్పున వేతనాలు చెల్లించాలి. అంటే 90 మంది కార్మికులకు కలిపి ప్రతీ నెల 9 లక్షల 90వేల రూపాయలు చెల్లించాలి. కానీ కార్మికులు మాత్రం ప్రతీ నెల వేతనం కోసం ఎదురుచూపులు చూడాల్సిన దుస్థితి దాపురించింది. ఇటీవల శానిటేషన్ కార్మికురాలికి వేతనం సకాలంలో అందకపోవడంతో ఆమెను డ్వాక్రా గ్రూపు డబ్బులు కట్టమని గ్రూపు సభ్యులు అడగగా ఆమె జీతాలు రాలేదని తెలిపింది. ఎట్టి పరిస్థితులలో డబ్బులు కట్టాల్సిందేనని గ్రూపు సభ్యులు ఒత్తిడి తేగా ఆమె ఆస్పత్రి పాలయ్యింది. ఇలా ఒకటేంటి ఇళ్ల కిరాయి, కిరాణా, టీవీ బిల్లు, అన్నీ కూడా వేతనాలపై ఆధారపడి ఉన్నాయి. వేతనాలు సకాలంలో అందక కుటుంబ పోషణ భారంగా మారిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ కుటుంబ సభ్యుల్లో ఎవరైనా చనిపోతే కనీసం మానవతా దృక్పథం కూడా చూపడం లేదని కార్మికులు వాపోతున్నారు. ఇటీవల కాలంలో 4నెలల జీతాలు రాకపోవడంతో కార్మికులు ధర్నాకు దిగారు. దీంతో సదరు ఏజెన్సీ నిర్వాహకులు కేవలం ఒక నెల వేతనం మాత్రమే చెల్లించారని, ఏజెన్సీ నిర్వాహకులు తమకు ప్రతీ నెల జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరుతున్నారు.

కార్మికులకు మూడు నెలల వేతన బకాయిలు చెల్లించాలి

● దుబాస్ రాములు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు



ఆస్పత్రి కార్మికులకు ఏజెన్సీ నిర్వాహకులు మూడు నెలల వేతన బకాయిలు చెల్లించాలి. కార్మికులు ధర్నా చేస్తేగాని సదరు ఏజెన్సీ నిర్వాహకుడు స్పందించడం లేదు. డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి వరకు మూడు నెలలకు సంబంధించిన వేతనాలు అందక కార్మికులు అవస్థలు పడుతున్నారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15

ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,6.00	సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15	వైజయంతి 70ఎంఎం - నాచారం 11.00,2.00,6.00,9.00	మహేశ్వరి 70 - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.00,2.30	అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15	అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00	సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.00,6.00,9.00	సాయిరాం 70 - పోచంపల్లి 11.15,2.30
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.15,6.15,9.30	శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30	శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00	శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,6.15,9.45	శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.15,6.00,9.15	శ్రీకృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00	విజేత 70 ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00
తాక్నూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30	శ్రీదేవి 70 - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15	SV సినీప్లెక్స్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 11.30,2.30	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	వెంకటసాయి 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15	రంగ 70 ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15	వెంకటేశ్వర 70 ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
	శివరంజని 70 - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00	శెట్టి సినిమా ఎ/సి - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.10,12.00,5.35	PVR ఎస్2 సోమ - మల్లాపూర్ 10.20PM	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.50,1.35,7.35,10.30	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.30PM
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,1.05,4.15,10.25	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40PM	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,1.35,4.30,7.35,10.30	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15,1.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30PM	INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.30PM	ఏషియన్ రాధిక - కాప్రా 10.45,4.30,10.40	మూవీటైమ్ - అమీర్‌పేట 7.00PM
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.50,7.50	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.35PM	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,4.20,10.20	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00AM	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.50PM	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45,4.30,7.30,10.35	ప్రైమాల్ - సనత్‌నగర్ 1.00PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.05PM	INOX ఆశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.10PM	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.50PM	టివోలి - సికింద్రాబాద్
PVR గలేరియా - పంజాగుట్ట 1.30PM	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.30PM	సినిమాస్ - బాలానగర్ 10.50PM	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.35AM	Cinepolis పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.55PM	సినిమాస్ - చందానగర్ 10.50PM	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 7.35PM	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.00PM	సినీటౌన్ - మియాపూర్ 1.45PM	షా షహెన్‌షా - చింతల్ 11.30,6.15,9.30
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.15PM	Cinepolis సుధా - శాలిబండ 1.40PM		మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.20PM	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,5.05		జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.30,4.30,7.30,10.35
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.10PM	ఏసియన్ సత్యం - అమీర్‌పేట్ 10.25,1.15,7.15,10.20		
	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.35,4.30,7.35,10.30		

వరంగల్: రాధిక ఎ/సి - వరంగల్, జెమిని 70 - వరంగల్, అమృత 70 - హన్మకొండ, శ్రీకృష్ణ క.మం - జనగాం, బయశ్రీ - నర్సంపేట్, ఆనంద్ - భూపాలపల్లి, కాకతీయ 70 - పరకాల, రామకృష్ణ - తొర్రూర్, లక్ష్మి ఎ/సి - మహబూబాబాద్, బాలాజీ ఎ/సి - నర్సంపేట్, వెంకటేశ్వర 70 - చేర్యాల, మోహన్ 70 - స్టేషన్‌ఘన్‌పూర్, సూర్య క.మం. - నెల్లికుదురు, మోహనరంగ - పరకాల, లక్ష్మి 70 ఎ/సి - దోర్నకల్, దుర్గ 70 ఎ/సి - భీంపల్లి

ఖమ్మం: ఆదిత్య 70ఎంఎం - ఖమ్మం, పూర్ణ - కొత్తగూడెం, ఉదయభాస్కర్ - భద్రాచలం

సాయిబాలాజీ - సత్తుపల్లి, సీతారామ - మణుగూరు, కళాంజలి - ఇల్లందు, వెంకటరామ 70 - తల్లాడ, వాసవి 70ఎంఎం - మధిర, శివం 70 ఎ/సి - సారపాక, బాలాజీ - కల్లూరు, లక్ష్మీకళానికేతన్ ఎ/సి - అశ్వరావుపేట

కరీంనగర్: శివ - కరీంనగర్, ప్రతిమ - కరీంనగర్, శ్రీనివాస - గోదావరిఖని, బాలాజీ - జగిత్యాల, నటరాజ్ - సిరిసిల్ల, లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి, వెంకటేశ్వర క.మం - హుస్నాబాద్, కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల, సంగీత 70 - పెద్దపల్లి, మురళి డీలక్స్ - జమ్మికుంట, శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ

సారథి పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్, చంద్ర 70 - ధర్మపురి, శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్, ఎస్.ఆర్ సినిమాస్ - మంథని

నిజామాబాద్: దేవి 70 - నిజామాబాద్, ప్రియా డీలక్స్ - కామారెడ్డి, వెంకటేశ్వర - బాన్సువాడ, పరమేశ్వర - బోధన్, శ్రీకృష్ణ ఎ/సి - నందిపేట, వెంకటేశ్వర - పిట్లం, వెంకటేశ్వర - దర్పల్లి, బృందావన్ - ఆర్మూర్, రామకృష్ణ - నాగిరెడ్డిపేట

మహబూబ్‌నగర్: తిరుమల - మహబూబ్‌నగర్, వెంకటేశ్వర 70 - గద్వాల్, దేవి 70 - జడ్చర్ల, మనోహర్ - నారాయణపేట్, సాయిరాం 70 - అచ్చంపేట్

రామకృష్ణ 70 - షాద్‌నగర్, పరమేశ్వరి - కొత్తకోట, పార్థసారథి - కల్వకుర్తి, వనయాంబ - ముక్తిపాడు, భువనేశ్వరి 70 - ఐజా, రాఘవేంద్ర - మక్తల్, వెంకటేశ్వర - కొల్లాపూర్, రాఘవేంద్ర - దేవరకద్ర, వెంకటేశ్వర - ఆమనగల్, శ్రీనివాస 70 - కడ్తల్, రమణ - నాగర్‌కర్నూల్

నల్గొండ: నటరాజ్ - నల్గొండ, రాఘవ - మిర్యాలగూడ, ఈశ్వర్ మాల్ - సూర్యాపేట, శివ - సూర్యాపేట, విక్రమ్ ఎ/సి - మిర్యాలగూడ, విష్ణు - కోదాడ, సుజన - చిట్యాల, రామకృష్ణ - నకిరేకల్

శ్రీనివాస - చౌటుప్పల్, లక్ష్మి 70ఎంఎం - మాల్, మల్లేశ్వరి - తిరుమలగిరి, వసుంధర - భువనగిరి, పద్మావతి - దామరచర్ల, వెంకటరమణ - నేరేడుచర్ల, విజయలక్ష్మి - నాంపల్లి, వెంకటేశ్వర 70 - కోదాడ, అంబరెడ్డి 70 - ఆలేరు, వెంకటేశ్వర - హుజూర్‌నగర్

ఆదిలాబాద్: నటరాజ్ - ఆదిలాబాద్, జెమిని - మంచిర్యాల, సంతోష - నిర్మల్, రాజ్యలక్ష్మి - కాగజ్‌నగర్, మహనందం - లక్సెట్టిపేట, కమల ఎ/సి - బైంసా, విజయ - చెన్నూర్, వెంకటేశ్వర - మందమర్రి, పిక్చర్ ప్యాలెస్ - ఆసిఫాబాద్

మెదక్: సాయిదత్త - మెదక్, శ్రీనివాస - సిద్దిపేట, నటరాజ్ - సంగారెడ్డి, మహేశ్వరి - సదాశివపేట, మోహన్ - జహీరాబాద్, తిరుమల ఎ/సి - గజ్వేల్, సాయి డీలక్స్ - నర్సాపూర్, వెంకటేశ్వర - నారాయణఖేడ్

రంగారెడ్డి: సినీమ్యాక్స్ - వికారాబాద్, శ్రీరాముల ఎ/సి - తాండూర్, శారద ఎ/సి - పరిగి, మణికంఠ - చేవెళ్ల

రాయచూర్: పద్మనాభ - రాయచూర్, శరణబసవేశ్వర - సింధనూర్, లక్ష్మి 70 - దేవదుర్గ, చంద్రహాస్ 70 - గంగావతి, స్వాగత్ మాల్ - సిరుగుప్ప

BHUVANESHWARI PICTURES

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.25am	ఎం.పి మాల్ - కాచిగూడ 11.10am
పివిఆర్ - ఎర్రమంజిల్ 5.35pm	జిఎస్ఎమ్ - మదీనగూడ 1.20pm
పివిఆర్ - ముసారాంబాగ్ 5.45pm	నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.10am

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎస్2 సోమ - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట	ఆశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్

శాంతి 70ఎంఎం ఎ/సి - మధిర | మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI PICTURES 9885291789

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM | తాక్నూరి - ఇసిఐఎల్ 2.00PM

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.15,2.50	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.25pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.25pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.10pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.30pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 8.00pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00am
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.40pm	ఏషియన్ రాధిక - కాప్రా 10.50am
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.10pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.00am
PVR గలేరియా - పంజాగుట్ట 4.35pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.20pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 8.00pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 3.10pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 5.00pm	సినిమాస్ - బాలానగర్ 4.30pm
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 4.10pm	సినిమాస్ - చందానగర్ 4.20pm
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 4.30pm	సినీటౌన్ - మియాపూర్ 10.50pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.20pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.40pm
PVR ఎస్2 సోమ - మల్లాపూర్ 4.50pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,4.45
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40pm	మూవీటైమ్ - అమీర్‌పేట 2.00,7.45
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.45pm	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,6.00
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 7.40pm	ప్రైమాల్ - సనత్‌నగర్ 7.30pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 7.50pm	టివోలి - సికింద్రాబాద్ 11.00am
INOX ఆశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.30pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00am
మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.55pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 3.10pm	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్ 1.55pm	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 1.30pm
సుధా - శాలిబండ 8.05pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 4.00pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.55pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.25pm

జెమిని - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	గీతా - నిజామాబాద్	గోల్డ్ - మంచిర్యాల
ఎస్2 - వరంగల్	ప్రతిమ - కరీంనగర్	వేణు - నిజామాబాద్	విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
శ్రీదేవి - హన్మకొండ	మల్టిప్లెక్స్ - గద్వాల్	జేఆర్ మాల్ - ఆర్మూర్	విష్ణురాం - కోదాడ
సాయిరాం - ఖమ్మం	తిరుమల - మహబూబ్‌నగర్	తిరుమల - సూర్యాపేట	జిఎస్‌సిఆర్ - కోదాడ, మీరజ్ - రాయచూర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30

- PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05pm
- PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50pm
- PVR గలేరియా - పంజాగుట్ట 11.00am
- PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.05pm
- PVR ఎస్2 సోమ - మల్లాపూర్ 1.30pm
- INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.40pm
- INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.20am
- Cinépolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 12.00pm
- మీరజ్ సినిమాస్ - చందానగర్ 5.15pm

ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	ఏషియన్ రాధిక - కాప్రా	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్

SRI VIJAYA FILMS

BHIMAA SHIVA THANDAVAM నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30	ASIAN తారకరామ - కాచిగూడ 11.15,2.15
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45	అలంకార్(ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15	ASIAN ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	SV సినీప్లెక్స్ ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.35,1.00,1.30,4.20,7.15,10.20	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.30,1.25,4.30,7.35,10.40	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.40,4.45,7.30,10.30
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.20,1.25,4.40,7.40,7.25,10.25	ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.45,7.40,10.30
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,12.00,2.45,8.15,11.00	అట్రియమ్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15,9.15
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.30,1.30,4.30,7.40,10.40	ఎస్2 సోమ - మల్లాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50	షా షహెన్‌షా - చింతల్ 11.15,6.15,9.15

SUPER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15

మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	రేపటి నుండి
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	ఈశ్వర్ - అత్తాపూర్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15	గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ
వెంకటరమణపద్మావతి 70 ఎ/సి - కాచిగూడ 11.15,2.30	BR హైటెక్ 70 - మాదాపూర్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
టివోలి 70ఎంఎం - సికింద్రాబాద్ 10.50,1.45,7.45	జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.15,4.30,10.40	సుష్మ 70ఎంఎం - వనస్థలిపురం
సినీటౌన్ - మియాపూర్ 10.15,7.30,7.40	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల
తాక్నూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	సూపర్ 70ఎంఎం - బాలాపూర్
	ముకుంద్ - మేడ్చల్

విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45pm | స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.30,8.20,11.00	ఎం.పి మాల్ - కాచిగూడ 10.20,4.30,7.40,10.40	ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,1.15,4.05,7.15,10.30	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,1.20,7.40,10.40	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,4.30,7.35
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15,4.55,7.55,11.00	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.10,4.10,7.30,10.40	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,1.30,4.15,7.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00	ఆశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 10.30AM | తాక్నూరి - ఇసిఐఎల్ 11.00AM

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.15PM	ఎం.పి మాల్ - కాచిగూడ 2.00PM	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.35PM
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.15PM	జిఎస్ఎమ్ - మదీనగూడ 5.00PM	సినిమాస్ - బాలానగర్ 1.50PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.50PM	నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.40PM	సినిమాస్ - చందానగర్ 1.30PM
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.15PM	ఆశోకా - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.00PM	సినీటౌన్ - మియాపూర్ 2.00PM
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 2.15PM	మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.50PM	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.30PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.50PM	పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.15PM	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45PM
PVR గలేరియా - పంజాగుట్ట 10.50PM	మంత్రామాల్ - అత్తాపూర్ 11.15AM	మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,4.15
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.50PM	సుధా - శాలిబండ 12.00PM	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 1.30PM
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 8.05PM	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.25PM	ప్రైమాల్ - సనత్‌నగర్ 2.15PM
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 8.15PM	సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.10PM	టివోలి - సికింద్రాబాద్ 1.00PM
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.45PM	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.25PM	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00AM	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 4.00PM
PVR ఎస్2 సోమ - మల్లాపూర్ 7.35PM	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి 1.00PM

జెమిని - వరంగల్	ప్రతిమ - కరీంనగర్	వేణు - నిజామాబాద్	విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
ఎస్2 - వరంగల్	మల్టిప్లెక్స్ - గద్వాల్	జేఆర్ మాల్ - ఆర్మూర్	జిఎస్‌సిఆర్ - కోదాడ
సాయిరాం - ఖమ్మం	తిరుమల - సూర్యాపేట		మీరజ్ - రాయచూర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30AM | ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్ 11.00,2.00,6.00,9.00
తాక్నూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 6.15PM

- PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
- PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.50pm
- PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.20pm
- PVR ఎస్2 సోమ - మల్లాపూర్ 4.50pm
- INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20am
- ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
- ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25pm
- మీరజ్ సినిమాస్ - చందానగర్ 8.15pm
- జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.30pm

సాయిరాం 70 - ఖమ్మం | వెంకటేశ్వర - తొర్రూరు | నారాయణ 70 - హుసన్‌పర్తి | రాజశ్రీ 70 - రాయికల్

NAVODAYA PICTURES 9505093322, 9848028739

GLOBAL CINEMAS LLP



ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలి

కామారెడ్డి టౌన్, మార్చి 13: తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల వేతనాలు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ సదాశివనగర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా ఆంగ్ల మాధ్యమంలో బోధన చేస్తూ, ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నప్పటికీ సకాలంలో వేతనాలు అందుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తమ వేతానలు సకాలంలో అందుతాయని భావించినా అందడం లేదని వాపోయారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, విద్యాశాఖ ఆధీనంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుల మాదిరి 010 పద్దు కింద ప్రతినెల 1వ తేదీన వేతనాలు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైనార్టీ విద్యా సంస్థల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డి టౌన్, మార్చి 13: 2024-25 విద్యా సంవత్సరంలో జిల్లాలోని 6 మైనార్టీ గురుకుల పాఠశాలలు, 6 జూనియర్ కళాశాలల్లో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి దయానంద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురుకులాల్లో 75 శాతం మైనార్టీలకు, 25 శాతం నాన్ మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులకు రిజర్వేషన్ సౌకర్యం కలదని తెలిపారు. 5వ తరగతి, కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలతో పాటు 6,7,8 తరగతులలో మిగిలిన సీట్లు ఖాళీల భర్తీ కోసం మైనార్టీ అభ్యర్థుల నుంచి మాత్రమే దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు టీఎంఆఈఐఎస్ తెలంగాణ.సీజీజీ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా ఈనెల 31లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అయితే గ్రామీణ ప్రాంతాల వారికి ఆదాయ పరిమితి రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2లక్షలకు మించి ఉండరాదని తెలిపారు.



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనుల పరిశీలన

రామారెడ్డి, మార్చి 13: రామారెడ్డి మండల గిద్ద గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్‌ఆర్‌జీఎస్ పనులను ఇన్‌చార్జ్ ఎంపీడీవో సవితారెడ్డి పరిశీలించారు. కూలీలు అందరు కొలతల ప్రకారం పనిచేసి రూ.272 పొందాలని తెలిపారు. ఎండవేడి తీవ్రంగా ఉన్నందున కూలీలు ఎక్కువగా తాగునీరు తీసుకువెళ్లాలని తెలిపారు. గ్రామంలో అందరికీ పని కల్పించాలని 100 మందికి తగ్గకుండా కూలీల హాజరు పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్ రాజయ్యకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ధర్మారెడ్డి, టీఏ శ్రీనివాస్, కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో కాంట్రాక్ట్ పద్ధతిన పోస్టుల భర్తీ

కామారెడ్డి టౌన్, మార్చి 13: కామారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్ట్ పద్ధతిన పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 9 మంది ప్రొఫెసర్లు, 15 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, 10 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 15 సీనియర్ రెసిడెంట్స్ పోస్టులను భర్తీ చేయనున్నామని తెలిపారు. ఈనెల 15న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రభుత్వ వైద్య కళాశాల నందు ఇంటర్వ్యూలు నిర్వహించబడుతాయని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు మార్చి 31, 2025 వరకు వైద్యవిద్య సంచాలకుల పరిధిలో పని చేసే కామారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాల, జిల్లా ప్రధాన ఆసుపత్రిలో పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు విద్యార్హతలు, కుల, నివాస ధ్రువీకరణ, ఇతర ధ్రువీకరణ పత్రాలు, ఒరిజినల్ సర్టిఫికేట్లతో హాజరు కావాలని తెలిపారు. మిగిలిన వివరాలకు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. జీఎంసీ. కామారెడ్డి.ఇన్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని తెలిపారు.

నేటి నుంచి గ్రామాల్లో సామాజిక తనిఖీలు

బీర్కూర్, మార్చి 13: 14వ విడత జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీలో భాగంగా గురువారం నుంచి గ్రామాల్లో తనిఖీ బృందం సభ్యులు తనిఖీలు చేపట్టనున్నారు. 2022 ఏప్రిల్ 1 నుంచి 2023 మార్చి 31 వరకు సంవత్సర కాలంలో 2 కోట్ల 31 లక్షల 31 వేల 926 రూపాయల ఉపాధిహామీ పనులు జరిగినట్లు ఏపీవో అక్మల్ తెలిపారు. ఇదిలా ఉండగా బుధవారం బీర్కూర్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సామాజిక తనిఖీలు చేపట్టే విధానంపై డీఆర్‌పీలు వీఎస్‌ఏలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఒక ఎస్‌ఆర్‌పీ, 8 మంది డీఆర్‌పీలు, 20 మంది వీఎస్‌ఏలు సామాజిక తనఖీల్లో పాల్గొంటున్నారు. వారం రోజుల పాటు గ్రామాల్లో వీఎస్‌ఏలు తనిఖీలు చేపట్టి గ్రామసభలు నిర్వహిస్తారు.

రేపు ఎల్లారెడ్డి మండల సర్వసభ్య సమావేశం

ఎల్లారెడ్డి, మార్చి 13 : ఎల్లారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఉంటుందని ఎల్లారెడ్డి ఎంపీడీవో లక్ష్మీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి జడ్పీటీసీ, ఎంపీటీసీలు ప్రత్యేక అధికారులు డివిజన్ మండల స్థాయి అధికారులు వారి నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.

అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు

మున్సిపల్ కమిషనర్ సుజాత

కామారెడ్డి టౌన్, మార్చి 13: కామారెడ్డి మున్సిపల్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ సుజాత తెలిపారు. బుధవారం మున్సిపల్ పరిధిలో పలువురు నిర్మాణం చేపట్టిన షెటర్లకు సిబ్బందితో కలిసి సీజ్ చేశారు. ఎలాంటి ఇంటి నెంబర్లు కేటాయింపులు లేకుండా ఆస్తి పన్నులు చెల్లించకుండా నిర్మాణాలు చేపట్టడం తగదని నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకుని నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జానయ్య తదితరులు పాల్గొన్నారు.



అనుమతులు లేకుండా నిర్మించిన షెటర్లను సీజ్ చేస్తున్న సిబ్బంది

కిసాన్ షాపింగ్‌మాల్ పై అంతస్తుల సీజ్

కామారెడ్డి పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తాలో గల కిసాన్ షాపింగ్ మాల్‌లో సెల్లార్, పై అంతస్తులను బుధవారం సీజ్ చేసినట్లు కమిషనర్ సుజాత తెలిపారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం పై అంతస్తులు అనుమతులు లేకుండా నిర్మించినటువంటి అంతస్తులను రెవెన్యూ, పోలీసు, మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో సీజ్ చేశామని ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



మద్నూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



డ్రైవర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తూ..

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే తోట

మద్నూర్, మార్చి 13: మండల కేంద్రంలోని సొసైటీలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పొద్దు తిరుగుడు కేంద్రాన్ని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.6760 చొప్పున క్వింటాల్‌కు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. ఆయనతో పాటు మాజీ ఎఎంసీచైర్మన్ సంగమేశ్వర్, మాజీ ఆత్మ కమిటి చైర్మన్ కొండ గంగాధర్, దీన్ దయాల్, శ్రీనివాస్ పటేల్, దరాస్ సాయిలు, హన్మాండ్లు, రమేష్, రవి, కుశాల్, శివాజీ, మార్కెట్ కార్యదర్శి బాబురావు తదితరులున్నారు.

● డ్రైవర్స్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

మద్నూర్: మండల కేంద్రంలో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయాన్ని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు ప్రారంభించారు. సమాజంలో డ్రైవర్ వృత్తి ఎంతో విలువైందని, వారి సేవలు అభినందనీయమన్నారు. కొందరి అజాగ్రత్త వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షుడు మగ్దుం, నాయకులు షైమద్, రవి, నగేష్, మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

● బురుజులను పరిశీలించిన ఎమ్మెల్యే

మండల కేంద్రంలో శిథిలావస్థకు చేరుకున్న బురుజులను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు పరిశీలించారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించి, విషయం ఎమ్మెల్యేకు తెలుపగా, ఎమ్మెల్యే పరిశీలించి, త్వరలో వాటిని తొలగించే విధంగా ఏర్పాట్లు చేస్తానన్నారు. ప్రమాదాలు జరగకుండా బురుజులను తొలగించేలా చూస్తామని, వర్షాకాలం నాటికి తొలగిస్తామన్నారు. ఆయనతో పాటు రమేష్, గంగాధర్, హన్మాండ్లు, స్వామి, సంతోష్, దరాస్ సాయిలు, మండల ప్రత్యేకాధికారి విజయ్, లక్ష్మణ్, తదితరులున్నారు.

ఎంపీడీవో కార్యాలయం ఆకస్మిక తనిఖీ

● సమయ పాలన పాటించని ఎంపీడీవో, కార్యాలయ సిబ్బంది ● ఆగ్రహం వ్యక్తం చేసిన జడ్పీ సీఈవో చందర్ నాయక్

బీర్కూర్, మార్చి 13: బీర్కూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని బుధవారం ఉదయం 10 గంటలకు జడ్పీ సీఈవో చందర్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. 10 గంటల నుంచి 11 గంటల వరకు కార్యాలయంలోనే కూర్చొని సిబ్బంది రాక కోసం వేచి చూశారు. 11 గంటల తరువాత ఒక్కొక్కరుగా కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో జడ్పీ సీఈవో చందర్‌నాయక్ ఎంపీడీవో, సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. 11 గంటలు దాటినా ఆఫీస్‌కు రాకుండా ఏం వెలగపెడుతున్నారని ఏకీపారేశారు. తీరు మార్చుకోకుంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు. మూడు, నాలుగు రోజుల పాటు సంతకాలు చేయకపోవడాన్ని గుర్తించారు. ఎలాంటి లీవ్ లెటర్ ఇవ్వకుండా కొంత మంది ఆఫీస్‌కు డుమ్మాలు కొట్టడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. మరికొంత మంది సిబ్బంది తన ఇష్ట రీతినా వ్యవహరిస్తున్నారని తమ ఇష్టం ఉన్నప్పుడు వస్తూ వెళుతున్నారని అక్కడున్న సిబ్బంది అధికారికి చెప్పారు. దీంతో జడ్పీ సీఈవో చందర్ నాయక్ వారిపై మండిపడ్డారు. తీరు మార్చుకోవాలని హెచ్చరించారు.



హాజరు పట్టికను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో చందర్‌నాయక్

ఉపాధి పనుల సోషల్ ఆడిట్‌పై ప్రత్యేక సమావేశం

దోమకొండ, మార్చి 13:మండలంలోని 9 గ్రామాలలో గతంలో చేపట్టినటువంటి ఉపాధిహామీ పనుల వివరాలపై సోషల్ ఆడిట్ నిర్వహణపై సిబ్బందికి అవగాహన కార్యక్రమం బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంట్‌లు, సోషల్ అడిట్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.9 గ్రామాలలో 17 వరకు సిబ్బంది అడిట్ నిర్వహించి మండల కేంద్రంలో 18న సోమవారం సోషల్ ఆడిట్ ప్రజావేదిక నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. గ్రామాల్లో గతంలో చేపట్టిన ఉపాధిహామీ పనులలో సోషల్ ఆడిట్ నిర్వహించే సంవత్సరంలో సగభాగం పంచాయతీ కార్యదర్శులు,సగభాగం ఫీల్డ్‌అసిస్టెంట్‌లు బాధ్యతలు నిర్వహించారు. ఆడిట్ సిబ్బందికి కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు రికార్డులను అందజేయాలన్నారు. సోషల్ ఆడిట్ విజయవంతం కావాడానికి సిబ్బందికి సహకరించాలన్నారు.ప్రతి గ్రామానికి స్పెషల్ అబ్జర్వర్‌ని నియమించడం జరుగుతుందన్నారు. వారు సోషల్ అడిట్ సిబ్బంది ఎదైతే ప్యార రాస్తారో దానిని రికార్డుల్లో రాయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, ఎంపీవో తిరుపతిరెడ్డి, ఏపీవో రజని, ఏఈవోలు శ్రీలత, క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌ఆర్‌పీ సాయిలు

పంచాయతీ కార్యదర్శుల సమావేశం

నిజాంసాగర్, మార్చి 13: మండలకేంద్రంలో బుధవారం పంచాయతీ కార్యదర్శుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గంగాధర్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో వందశాతం పన్నులను వసూలు చేయాలని, శానిటేషన్ పనులు చేపట్టాలన్నారు. ఇందులో మండల పంచాయతీ అధికారి అబ్బా గౌడ్, ఏపీవో శ్రీనివాస్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

గాంధారి, మార్చి 13: మండలంలోని ముదేళ్లి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందిన ఇద్దరు చిన్నారులు రవి, సుతారిశశాంక్ కుటుంబాలను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పరామర్శించారు. అలాగే కాంగ్రెస్ కార్యకర్త కాశీరాం కుటుంబాన్ని, కమ్మరి గోపాల్, లద్దాప్ షైమద్ కుటుంబాలను పరామర్శించారు. ఇందులో మాజీ సర్పంచ్ కాగుల పద్మమోహన్‌యాదవ్, ఎంపైఎప్ సభ్యులు రమేష్‌యాదవ్, వినోద్ రాథోడ్, నాజర్, తదితరులున్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో మునిగి యువకుడి మృతి

భిక్కనూరు, మార్చి 13: భిక్కనూరు మండలకేంద్రంలో చేపలు పట్టడానికి వెళ్లిన యువకుడు ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతిచెందాడు. భిక్కనూరు ఎస్సై సాయికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గంట వేణుగోపాల్ (35) గ్రామంలోని బస్టాండ్ సమీపంలో గల బొబ్బి లి చెరువులో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారీ చెరువులో పడగా ఈత రాకపోడంతో నీటమునిగి చనిపోయాడు. మృతుడి తల్లి వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని గజ ఈతగాళ్ల సహాయంతో బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రి కి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

తాండూరులో యువతి అదృశ్యం

నాగిరెడ్డిపేట, మార్చి 13: మండలంలోని తాండూర్ గ్రామానికి చెందిన 21 సంవత్సరాల యువతి కృష్ణవేణి మంగళవారం సాయంత్రం నుంచి అదృశ్యమైనట్లు ఎస్సై రాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరు గ్రామానికి చెందిన మునిగేపల్లి రాజయ్యకు ముగ్గురు సంతానమని, అతని రెండో కూతురైన కృష్ణవేణి డిగ్రీ పూర్తి చేసిందని, కృష్ణవేణికి వివాహ సంబంధం కుదిరిందని తెలిపారు. అయితే లింగంపేట మండలం పోల్కంపేట్ గ్రామానికి చెందిన అబ్బాయితో కృష్ణవేణికి ఈనెల 14న గురువారం ఎంగేజ్‌మెంట్ ఉందన్నారు. అయితే ఎంగెజ్మెంట్‌కు రెండు రోజుల ముందు ఈనెల 12న మంగళవారం సాయంత్రం ఇంటి వద్ద నుంచి కృష్ణవేణి కుటుంబ సభ్యులకు చెప్పకుండా అదృశ్యమైందన్నారు. కుటుంబ సభ్యులు ఆమె కోసం బంధువుల వద్ద, ఆమె స్నేహితుల వద్ద వెతికినా ఆమె ఆచూకీ లభించలేదని తెలిపారు. కృష్ణవేణి తండ్రి రాజయ్య బుధవారం ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

లోయలో పడిపోయిన కారు

సదాశివనగర్, మార్చి 13: మండలంలోని లింగంపల్లి జనగాం శివారుల్లో జూట్ పరిశ్రమ ఏర్పాటుకు పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ రోడ్డును అర్థాంతరంగా నిలిపివేయడంతో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. బుధవారం దేవునిపల్లికి చెందిన తల్లీకొడుకులు కారులో లింగంపల్లి నుంచి కరడ్‌పల్లి వైపు బంధువుల ఇంటికి వెళ్తుండగా ప్రమాదకరమైన మూలమలుపు మధ్యలోనే పనులు నిలిచిపోవడంతో ఎడమవైపు కారు దూసుకెళ్లి లోయలో పడిపోయింది. ఎలాంటి ప్రాణాపాయం జరగలేదని కారులో ప్రయాణిస్తున్న వారు స్వల్పగాయాలతో బయటపడినట్లు స్థానికులు తెలిపారు. సంఘటన స్థలాన్ని ట్రైనీ ఐపీఎస్ కాజల్ పరిశీలించారు. పరిశ్రమ పనులు చేయడం కోసం రోడ్డును వేసిన పనులను మధ్యలోనే వదిలేయడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

చెరువు కట్టపై మృతదేహం లభ్యం

పిట్లం, మార్చి 13: మండల కేంద్రంలోని మారేడు చెరువు కట్టపై గుర్తు తెలియని మృతదేహం ఉందని స్థానికులు బుధవారం ఉదయం పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి బాన్సువాడ డీఎస్పీ సత్యనారాయణ, రూరల్ సీఐ సత్యనారాయణ, ఎస్సై నరేష్ చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ఎస్సై నరేష్ వివరాల ప్రకారం.. పిట్లం మండలం కారెగాం తండాకు చెందిన నునావత్ కిషన్(45)గా గుర్తించామన్నారు. కిషన్ వ్యవసాయ పనులు చేసుకుంటు జీవనం సాగిస్తుంటాడన్నారు. 12వ తేదీన ఉదయం 10 గంటల ప్రాంతంలో ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాత్రి అయినా ఇంటికి రాకపోగా.. బుధవారం ఉదయం మారేడు చెరువు కట్టపై గుర్తు తెలియని వ్యక్తులు కిషన్ గొంతు కోసి, చంపి ఆధారాలు లేకుండా చేద్దామని శవాన్ని కాల్చడానికి ప్రయత్నించారన్నారు. మృతుడి తమ్ముడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నామని ఎస్సై తెలిపారు.



ప్రమాదంలో కారు బోల్తా పడిన దృశ్యం

ఆర్టీఏ చెక్‌పోస్టు సమీపంలో కారు ఢీకొన్న లారీ

● కారు బోల్తా, ఇద్దరికి గాయాలు

భిక్కనూరు, మార్చి 13: భిక్కనూరు మండలంలోని 44వ జాతీయ రహదారిపై ఆర్టీఏ చెక్‌పోస్టు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు బోల్తా పడగా కారులో ఉన్న ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. భిక్కనూరు ఎస్సై సాయికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లా భైంసాకు చెందిన శ్రావణ్, ఓంప్రకాష్ హైదారాబాద్‌లో చదువుతున్న వారి పిల్లలను తీసుకురావడానికి కారును కిరాయికి తీసుకుని వెళ్తుండగా జంగంపల్లి ఆర్టీఏ చెక్‌పోస్టు సమీపంలో అదేవైపు వెళ్తున్న లారీ అతివేగంగా వచ్చి ఢీకొనడంతో కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఓంప్రకాష్, శ్రావణ్‌కు స్వల్పగాయాలు కాగా డ్రైవర్ సయ్యద్ పర్వేజ్‌కు ఏమికాలేదు. కారు డ్రైవర్ సయ్యద్ పర్వేజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని గాయపడిన వారిని చికిత్స నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.

ఆరేపల్లితండా పాఠశాల ఆకస్మిక తనిఖీ

రాజంపేట, మార్చి 13: రాజంపేట మండలంలోని ఆరేపల్లితాండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బుధవారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను పరిశీలించి, పాఠశాలలో ఉపాధ్యాయుడు అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడు బాలాజీ పాఠశాలకు ఎన్నిరోజులుగా రావడం లేదని విద్యార్థులను, పాఠశాల విద్యావాలంటీర్‌ను అడిగి తెలుసుకున్నారు. గత వారం, పది రోజులుగా విధులకు ఉపాధ్యాయుడు పాఠశాలకు హాజరుకాకపోతే మండల విద్యాధికారి ఏం చేస్తున్నారని ఆగ్రహించారు. ఈ విషయమై ఎంఈవో రామస్వామి, కాంప్లెక్స్ హెచ్ఎంను వివరణ వివరణ ఇవ్వాలని ఆదేశించారు.



ఎస్ఎఫ్ఐ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

ఎస్‌ఎఫ్‌ఐని దేశవ్యాప్తంగా బ్యాన్ చేయాలి : ఏబీవీపీ జిల్లా కన్వీనర్

కామారెడ్డి టౌన్, మార్చి 13: కామారెడ్డి జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఏబీవీపీ నాయకులు ఎస్ఎఫ్ఐ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ చరణ్ మాట్లాడుతూ కేరళలోని వెటర్నరి అండ్ ఎనిమల్‌హస్‌బెండరి యూనివర్సిటీలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న సిద్ధార్థ్ మరణానికి కారణమైన ఎస్ఎఫ్ఐ గుండాలను కఠినంగా శిక్షించాలని అన్నారు.ర్యాగింగ్ పేరుతో ఎస్ఎఫ్ఐ గుండాలు తీవ్రంగా మానసిక వేదనకు గురిచేసి సిద్దార్థ్‌ను ఆత్మహత్యకు ప్రేరేపించడం జరిగిందని తెలిపారు. ఇది కచ్చితంగా ఎస్ఎఫ్ఐ గుండాలు చేసిన హత్యనే అని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు ఖలీల్, రోహిత్, రాజు, అల్తాప్, సాత్విక్, ప్రభు, రాజు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

సంఘ భవన నిర్మాణ పనులు ప్రారంభం

బీబీపేట, మార్చి 13: మండలంలోని మందాపూర్ గ్రామంలో ప్రభుత్వ సలహాదారుడు మహ్మద్ షబ్బీర్‌అలీ రూ.2లక్షల నిధులతో సంఘం మొక్క నిర్మాణ పనులు ప్రారంభించినట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఇందులో సంఘం అధ్యక్షుడు చింతల మోహన్‌రెడ్డి, సభ్యులు లింగారెడ్డి, రాజి రెడ్డి, భాస్కర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, బాగారెడ్డి, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సినిమా గైడ్ కామారెడ్డి

కామారెడ్డి

దర్శన్	- హనుమాన్
శాంతి	- గామి
ప్రియా 70	- భీమా
ప్రియా 35	- ఆపరేషన్ వాలెంటైన్

బాన్సువాడ

మహేశ్వరి	- భీమా
వెంకటేశ్వర	- గామి



చికెన్ ధరలు

రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	100	160	180
వెన్‌కాబ్(కిలో)	:	100	180	210

